షీ టీమ్స్‌కి స్కూటీలు అందజేత

సిటీబ్యూరో, మే 2 (నమస్తే తెలంగాణ): కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్ సంస్థ 12 ద్విచక్రవాహనాలను సైబరాబాద్ షీటీమ్స్ పోలీసులకు అందచేసింది. సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సీఎస్‌సీ) సహకారంతో అందచేసిన ఈ హోండా యాక్టివా వాహనాలను సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి, జాయింట్ సీపీ(ట్రాఫిక్) గజరావు భూపాల్‌తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మహంతి మాట్లాడుతూ షీటీమ్ బృందాలు మహిళలు, చిన్నారుల భద్రత కోసం నిరంతరంగా పని చేస్తున్నాయని, బీజీఎల్ సంస్థ సీఎస్‌ఆర్ కింద అందచేసిన ఈ ద్విచక్ర వాహనాలతో షీటీమ్ బృందాలు మరిన్ని మెరుగైన సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజీఎల్ సంస్థ ప్రతినిధులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

పలు చోట్ల ఆబ్కారీ దాడులు

3.278కిలోల గంజాయి స్వాధీనం

సిటీబ్యూరో, మే 2 (నమస్తే తెలంగాణ): గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను ఆబ్కారీ ఎస్‌టీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి 3.278 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే...ధూల్‌పేటకు చెందిన సంజయ్ సింగ్ పురాణపూల్ ప్రాంతం జియాగూడ ప్రాంతాల్లో ద్విచక్రవాహనంపై తిరుగుతూ గంజాయి తరలిస్తున్నాడు. సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ పోలీసులు శుక్రవారం నిందితుడిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని, అతడి వద్ద నుంచి 2.078కిలో గంజాయితో పాటు ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా రాకూర్ అశిష్ సింగ్, లక్ష్మణ్ సింగ్, నీరజ్ రాయ్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌టీఎఫ్ ఈఎస్ అంజిరెడ్డి తెలిపారు.

● మూసాపేట్ జేపీ, భరత్ నగర్ ప్రాంతాల్లో ఎస్‌టీఎఫ్‌డీ టీం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఈస్ట్ గోదావరి జిల్లాకు చెందిన కొంపల్లి యశ్వంత్‌సాయి షణ్ముఖ వద్ద 1.20 కేజీల గంజాయితో పాటు ద్విచక్రవాహనం, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ జ్యోతి తెలిపారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును బాలానగర్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు.

నా గుడిసెను కూలగొట్టిండ్రు

(మొదటిపేజీ తరువాయి)

రేవంత్‌రెడ్డి స్పందించి తనకు న్యాయం చేయాలని కోరారు.

ఎమ్మార్వో అనితారెడ్డి తప్పుడు కేసు

ప్రభుత్వం అధికారికంగా ఫిల్మ్‌నగర్‌లోని వినాయకనగర్‌లో 124 గజాల స్థలం కేటాయించారని, రాళ్ల గుట్టలుగా ఉన్న ఈ స్థలాన్ని తాను, తన కుటుంబ సభ్యులతో చదును చేసుకొని గుడిసె వేసుకున్నానన్నారు. బల్దియాలో రిజిస్ట్రేషన్ చేసుకోగా, ఇంటి. నం.8-2-293/82/వీఎన్/392 కేటాయించారన్నారు. ప్రస్తుతం కబ్జాదారులు తాను వేసుకున్న గుడిసెను నేలమట్టం చేశారని, ఇటీవల తన స్థలంలో పూజలు నిర్వహించేందుకు వెళ్లగా, షేక్‌పేట ఎమ్మార్వో తాను ఆ భూమిని కబ్జా చేశానంటూ తప్పుడు కేసు పెట్టారని ఆరోపించారు. తన స్థలాన్ని కబ్జా చేస్తున్నా పట్టించుకోని ఎమ్మార్వో ప్రభుత్వం తనకు కేటాయించిన భూమిని తానే కబ్జా చేశానంటూ ఫిర్యాదు చేయడం అన్యాయమన్నారు.

ఆన్‌లైన్‌లో రుణం.. నమ్మితే మోసం..

- నకిలీ ప్రకటనలతో మోసపోతున్న బాధితులు
- డబ్బులు కాజేస్తున్న సైబర్ నేరగాళ్లు
- అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు

సిటీబ్యూరో, మే2(నమస్తే తెలంగాణ): సికింద్రాబాద్‌కు చెందిన 59 ఏళ్ల ప్రైవేటు ఉద్యోగికి వాట్సాప్ గ్రూపులో రూ. 15 లక్షల రుణం ఇస్తానంటూ ప్రకటన వచ్చింది. ఇది చూసి అతడు ప్రకటనలో ఇచ్చిన నంబర్‌కు కాల్‌చేయగానే అవతలి వ్యక్తి రుణానికి సంబంధించి మాయమాటలు చెప్పి నమ్మించాడు. అప్లై చేయగానే సిబిల్ తక్కువగా ఉందంటూ బ్యాంక్‌రుణం ప్రాసెస్ చేయాలంటే సిబిల్‌తో పాటు కొన్ని చార్జీలు కట్టాలంటూ రూ.14.5లక్షలు వసూలు చేశాడు. ఈ సొమ్ము రుణం మంజూరు కాగానే రిఫండ్ చేస్తామని చెప్పాడు. చివరికి సైబర్ నేరగాడు స్పందించకపోవడంతో బాధితుడు సైబర్ పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేశాడు.

– నగరానికి చెందిన 57 ఏళ్ల ఉపాధ్యాయురాలు ఆన్‌లైన్‌లో రుణం కోసం ఒక ఫైనాన్స్ ప్రకటన చూసి వారిని సంప్రదించింది. సదరు ఫైనాన్స్ కంపెనీ ప్రతినిధి నంటూ ఒకరూ ఆమెను సంప్రదించి లోన్‌ప్రాసెసింగ్ ఫీజు, ఇతరత్రా చార్జీల పేరుతో పలు దఫాలుగా రూ.5.50 లక్షలు తాను సూచించిన ఖాతాల్లో జమ చేయించుకున్నాడు. ఎన్నిసార్లు డబ్బులు ఇచ్చినా తనకు లోన్ మంజూరు చేయకపోగా ఇంకా డబ్బులు కావాలంటూ అడుగుతుండడంతో ఆమెకు అనుమానం వచ్చి సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసింది.

ఇలాంటి ఘటనలు నగరంలో తరుచుగా జరుగుతున్నాయి. సైబర్ పోలీసుల దృష్టికి కొన్నే ఫిర్యాదులు వస్తుండగా రెండు నుంచి మూడు లక్షలకు సంబంధించి మోసపోయినవి బాధితులు పోలీసుల వరకు తీసుకురావడం లేదని సైబర్ పోలీసులు తెలిపారు. క్లిక్ చేస్తే రుణం.. అంటూ మభ్యపెట్టి అప్లైలోన్ చార్జీల పేరుతో దోపిడీ చేస్తున్న ఘటనలు చాలా జరుగుతున్నాయి. వడ్డీ తక్కువ.. డాక్యుమెంట్లు అవసరం లేదు.. నిమిషాల్లోనే రుణం మంజూరు.. ఆన్‌లైన్‌లో ఇలాంటి ప్రకటనలు డబ్బులు అవసరమున్నవారికి ఆశ పుట్టిస్తున్నాయి. రుణం ముసుగులో వ్యక్తిగత, ఆదాయ వివరాలు సేకరిస్తూ రుణం మంజూరైందని చెప్పి ఆ తర్వాత చార్జీల పేరు చెప్పి సొమ్ములు కొల్లగొడుతున్నారు. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ గత సంవత్సరం 75 ఆన్‌లైన్ లోన్లకు సంబంధించిన మోసాల కేసులు నమోదైతే ఈ సంవత్సరం మొదటి నాలుగు నెలల్లోనే 28 కేసులు నమోదయ్యాయి.

ప్రకటనలు చూసి మోసపోయి..

వ్యక్తిగత రుణం అవసరమున్న కొందరు బ్యాంకులు, నాన్‌బ్యాంకింగ్‌ఫైనాన్షియల్ కంపెనీలను సంప్రదిస్తారు. వారు డాక్యుమెంట్లు, సిబిల్ ఇలా పలు కారణాలు చెప్పడంతో అప్పు పుట్టదనే ఆలోచనలో ఆన్‌లైన్‌లో వెతుకుతున్నారు. రుణం కోసం వెతికితే ఆన్‌లైన్‌లో కనిపించే ప్రకటనలకు ఆకర్షితులవుతున్నారు. గూగుల్‌లో లోన్ కోసం వెతికితే అందుకు సంబంధించిన ప్రకటనలు చాలా కనిపిస్తున్నాయి. ఈ ప్రకటనల వెనక ఎవరున్నారు.. అసలు కంపెనీలు నిజమైనవా కావా తేల్చుకోకుండానే లోన్‌కోసం అప్లై చేస్తున్నారు. సైబర్‌నేరగాళ్లు ఇచ్చే ఫేక్ ప్రకటనలలో నిజానిజాలు తెలుసుకోకుండానే చాలామంది లోన్ల కోసం అప్లికేషన్ నింపడం, అందులో ఉన్న కాంటాక్ట్ నంబర్లను సంప్రదించడంతో సైబర్ నేరగాళ్లు తమ పని మొదలుపెడ్తారు. ముందు నమ్మించి ఆ తర్వాత సిబిల్ కరెక్ట్ లేదని, అది సరిచేయాలంటే కొంత చార్జీలు కట్టాలని షరతు పెడతారు. సిబిల్ స్కోర్ ఇంకా సెట్ చేయలేదని, రుణం ప్రాసెస్‌లో ఉందంటూ కొన్నిరోజుల మభ్యపెట్టి ఆ తర్వాత జీఎస్‌టీ చార్జీలు కట్టాలంటూ మరికొన్ని డబ్బులు లాగుతున్నారు. ఇలా పలురకాలుగా డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయించుకుని ఆ తర్వాత లోన్ త్వరలోనే వస్తుందంటూ చెప్పి స్పందించడం మానేస్తున్నారు. ఇటీవల హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్‌కు వస్తున్న ఫిర్యాదుల్లో ఎక్కువగా ఆన్‌లైన్‌లోన్లకు సంబంధించినవే ఉన్నాయని పోలీసులు చెబుతున్నారు. అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

ఆన్‌లైన్ స్నేహమా.. ఆలోచించు మిత్రమా!

స్నేహమంటూ నమ్మించి వ్యాపారిని బురిడి కొట్టించిన యువతి

రూ.33 లక్షలతో పరారీ..

సిటీబ్యూరో, మే 2 (నమస్తే తెలంగాణ): కొత్త స్నేహితుల కోసం ఆన్‌లైన్‌లో వెతుకుతున్నారా నిండా మునగడం ఖాయం. ఫ్రెండ్‌షిప్ కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన వెబ్‌సైట్లు, యాప్‌లోకి వెళ్లి ముక్కూమొహం తెలియని వారితో స్నేహం చేస్తే అసలుకే మోసం వచ్చే అవకాశాలే ఎక్కువగా ఉంటాయని సైబర్ నిపుణులు పేర్కొంటున్నారు. ఇప్పటికే సైబర్‌నేరగాళ్లు ఉద్యోగాలు, స్టాక్ ట్రేడింగ్, పెండ్లిళ్లు, ఇన్సూరెన్స్, రుణాలంటూ వివిధ రకాలుగా నమ్మించి మోసం చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్స్‌పై ఫ్రెండ్ న్యూ ఫ్రెండ్స్ ఇన్ ఆన్‌లైన్ అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నారు. ఈ ప్రకటనలు చూసి కొందరు నిజమని నమ్మేస్తున్నారు. అందులోనూ అందమైన అమ్మాయిల ఫొటోలు పెట్టుకొని సైబర్‌నేరగాళ్లు పరిచయాలు చేసుకుంటున్నారు. స్నేహం పెరిగిన తరువాత అమ్మాయిల్లా మాట్లాడుతూ మోసాలకు తెరలేపుతున్నారు. మొదట్లో ఇలాంటి మోసాలు చాలా జరిగేవి. అయితే వీటిపై అవగాహన పెరగడంతో చాలా మంది ఆ స్నేహాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఇటీవల తిరిగి ఈ తరహా మోసాలు ప్రారంభమయ్యాయి.

33 లక్షలు కొట్టేసింది..!

మీర్‌పేట్‌కు చెందిన ఒక వ్యాపారి ఫేస్‌బుక్ బ్రౌజ్ చేస్తుండగా ఫ్రెండ్ న్యూ ఫ్రెండ్ ఇన్ ఆన్‌లైన్ అనే ప్రకటన కన్పించింది. దానిని క్లిక్ చేయడంతో యాప్ డౌన్‌లోడ్ అయ్యింది. యాప్ డౌన్‌లోడ్ కాగానే రాశి పేరుతో ఒక యువతి కాంటాక్టు అయ్యింది. 15 రోజుల పాటు బాగానే మాట్లాడుకున్నారు. ఈ క్రమంలోనే ఇద్దరి మధ్య స్నేహం బలపడింది. ఆ తరువాత ఆ యువతి తనకు అర్జెంట్‌గా డబ్బు అవసరముందని, తన ఆస్తిని అమ్మకానికి పెట్టానని, దానిని అమ్మగానే డబ్బు ఇస్తానంటూ నమ్మించింది. వారం పది రోజులకోసారి డబ్బులు అడుగుతూనే మరోవైపు స్నేహం కొనసాగించింది. ఇలా 2024 ఆగస్టు నుంచి 2025 ఏప్రిల్ వరకు డబ్బులు అవసరమున్నాయంటూ నమ్మిస్తూ 8 నెలల్లో రూ. 33.12 లక్షలు కాజేసింది. అయితే డబ్బులు లేవనప్పుడల్లా యువతి అలిగినట్టు నటించడంతో ఎక్కడ స్నేహం కట్ చేస్తుందోనని భయపడిన బాధితుడు అడిగినప్పుడల్లా డబ్బులు ఇచ్చాడు. అయినా ఈ నగదు అప్పుగా ఇచ్చానని.. తిరిగి వస్తుందన్న భ్రమలో ఉన్నాడు.తీరా తీసుకున్న నగదు ఇవ్వాలని యువతిని కోరగా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసింది. ఈ విషయమై బాధితుడు ఆరా తీయగా పక్కా స్నేహం ముసుగులో నగదు కాజేసిందని గుర్తించి రాచకొండ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

మహిళను మోసం చేసిన వ్యక్తిపై కేసు

బంజారాహిల్స్,మే 2: పెళ్లి చేసుకుంటానంటూ మహిళను నమ్మించి లోబర్చుకుని మోసం చేసిన వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే..బంజారాహిల్స్ రోడ్ నం 9లో నివాసం ఉంటున్న చంద్రకాంత్ అదే ప్రాంతంలో నివాసం ఉంటున్న మహిళను పెళ్లి చేసుకుంటానంటూ నమ్మించి పరిచయం పెంచుకున్నాడు. ఆమె కుటుంబ పరిస్థితిని గమనించి అండగా నిలుస్తానని నమ్మబలికి లోబర్చుకున్నాడు. కొన్నాళ్ల తర్వాత పెళ్లి గురించి నిలదీయగా పట్టించుకోకపోగా దూరం పెట్టడం ప్రారంభించాడు. తాను మోసపోయినట్లు గుర్తించి బాధితురాలు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఎల్బీనగర్ ఫ్లైఓవర్ పై కారు బీభత్సం

ధ్వంసమైన కారు

మన్సూరాబాద్, మే 2: మద్యం మత్తులో ఉన్న వ్యక్తి కారును అతివేగంగా నడుపుతూ ఎల్బీనగర్ కామినేని ఫ్లైఓవర్ పై బీభత్సం సృష్టించాడు. రెండు బైకులతో పాటు డివైడర్ ను ఢీ కొట్టాడు. పోలీసుల కథనం ప్రకారం.. ఉప్పల్ భగాయత్ కు చెందిన ప్రభాకర్ రెడ్డి గురువారం రాత్రి 11.30 గంటల సమయంలో మద్యం తాగి కారులో ఎల్బీనగర్ రింగ్ రోడ్డు నుంచి ఉప్పల్ భగాయత్ కు వెళ్తున్నాడు. కామినేని ఫ్లైఓవర్ పైకి రాగానే మద్యం మత్తులో ఉన్న ప్రభాకర్ రెడ్డి రెండు బైకులను ఢీకొట్టాడు. బైకులపై ఉన్న శివకుమార్, విజయ్ కుమార్ లకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రభాకర్ రెడ్డికి డ్రంక్ అండ్ టెస్టులు నిర్వహించగా 190 బ్లడ్ ఆల్కహాల్ కౌంట్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ ప్రభాకర్ రెడ్డి పై పోలీసులు కేసు నమోదు చేశారు.

బాలుడిని లోబర్చుకుని పాడుపని..

బంజారాహిల్స్,మే 2: బాలుడిని మాయమాటలతో లోబర్చుకుని లైంగికదాడికి పాల్పడిన మహిళపై పోక్సో కేసు నమోదైంది. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ బంగ్లాలో పనిచేస్తున్న కొంతమంది పనిమనుషులకు సర్వెంట్ క్వార్టర్స్ ఇచ్చారు. మూడు కుటుంబాలు క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్నాయి. కాగా ఇటీవల ఓ పనిమనిషి కొడుకుతో పక్కింట్లో నివాసం ఉంటున్న మరో మహిళ పని మనిషి సన్నిహితంగా ఉంటోంది. కాగా మూడు రోజుల క్రితం బాలుడిని ముద్దు పెట్టుకుంటున్న దృశ్యాన్ని తల్లిదండ్రులు చూసి మహిళను గట్టిగా మందలించారు. ఏం జరిగిందని కొడుకుతో ఆరా తీయగా తాను ఒంటరిగా ఉన్న సమయంలో గదిలోకి వచ్చి తనతో అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే తప్పుడు ఫిర్యాదులు చేస్తానంటూ బెదిరించిందంటూ బాలుడు చెప్పాడు. మైనర్‌ను లోబర్చుకున్న పనిమనిషిపై చర్యలు తీసుకోవాలంటూ బాలుడి తల్లి జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

డ్రోన్లపై ఎగురవేతపై నిషేధం

సిటీబ్యూరో, మే 2 (నమస్తే తెలంగాణ): మిస్ వరల్డ్ పోటీల నేపథ్యంలో సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని పలు చోట్ల డ్రోన్‌లను ఎగురవేయడంపై నిషేధం విధిస్తున్నట్లు సీపీ అవినాశ్ మహంతి తెలిపారు. ఈనెల 2నుంచి 31వరకు హైటెక్స్, మాదాపూర్ ప్రాంతాల్లో, ఈనెల 6నుంచి 8వరకు ఆర్‌జీఐ ఎయిర్‌పోర్ట్, శంషాబాద్ పరిధిలో, ఈనెల 10 నుంచి 17వరకు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో, ఈనెల 16న చిలుకూరులోని ఎక్స్ పరియం ఎకో-టూర్ పార్క్‌లో, ఈనెల 20, 21న గచ్చిబౌలి టీ-హబ్, ఈనెల 21న మాదాపూర్ శిల్పారామం, ఈనెల 22న శిల్ప కళావేధికలో, ఈనెల 2నుంచి జూన్ 2వరకు మాదాపూర్ ట్రిడెంట్ హోటల్, హైటెక్ సిటీ ప్రాంతాల నుంచి 100 మీటర్ల దూరం వరకు రిమోట్ కంట్రోల్ డ్రోన్‌లు, పారా గ్లిడర్స్, మైక్రో లైట్ ఎయిర్ క్రాఫ్ట్స్ వంటివి ఎగురవేయడం నిషేధమని సీపీ ఉత్తర్వులు జారీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

యువకుడి దారుణ హత్య

చాంద్రాయణగుట్ట మే 2: యువకుడిపై కత్తులతో దాడి చేసి దారుణంగా హత్య చేసిన ఘటన ఫలక్‌నామా పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం మధ్యాహ్నం కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాతబస్తీ తీగలకుంట రోడ్డు లోని బీక చష్మ ప్రాంతంలో స్టార్ పాన్ షాప్ ను మాజీద్ (25) అనే యువకుడు తన సోదరుడు ఆజంతో కలిసి నిర్వహిస్తున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో పాన్‌షాప్ వద్దకు వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని దుండగులు మాజీద్‌ను కత్తులతో పొడిచి పారిపోయారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రవాణాకు రిక్త హస్తం

(మొదటిపేజీ తరువాయి)

మొదలుపెట్టింది. అట్టహాసంగా ప్రకటించిన నార్త్ సిటీకి అనువైన ఎలివేటెడ్ కారిడార్, ఓల్డ్ సిటీకి మెట్రో, ఫ్యూచర్ సిటీకి గ్రీన్ ఫీల్డ్ హైవే, రెండో దశ మెట్రో విస్తరణ పేరిట రూపొందించిన ప్రణాళికలన్నీ కాగితాలకే పరిమితమయ్యాయి. ఒక్కో ప్రాజెక్టును బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టాలెక్కించేందుకు పకడ్బందీ విధానాలను అమలు చేస్తే.. కాంగ్రెస్ సర్కారు పేకమేడల్లా కుప్పకూల్చింది.

ఫ్యూచర్ సిటీ కాగితాలకే పరిమితం

బీఆర్ఎస్ హయాంలో చేపట్టి, తుది దశలో ఉన్న ప్రాజెక్టులను మాత్రమే కాంగ్రెస్ సర్కారు పూర్తిచేసి ప్రారంభించింది. సొంతంగా కాంగ్రెస్ సర్కారు రూపొందించిన ప్రణాళికల లేకుండా పోయింది. హైదరాబాద్ నగరానికి తలమానికమైన ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టుకు సీఎం రేవంత్‌రెడ్డి అట్టహాసంగా శంకుస్థాపన చేసి గాలికొదిలేశారు. 16 కిలోమీటర్ల పొడవైన ఈ ప్రాజెక్టు కోసం కనీసం భూసేకరణ కూడా చేయలేదు. హెచ్ఎండీఏ పరిధిలోని పలు ప్రాంతాల్లో లింకు రోడ్ల నిర్మాణ ప్రతిపాదనలు ఉన్నాయి. వీటి అలైన్‌మెంట్ మార్చివేసి, కొత్తగా చేపట్టాలని భావించినా.. అరకొర నిధులతో ఇప్పటికీ మొదలుకాలేదు. హైదరాబాద్ చరిత్రలోనే సరికొత్త నగరాన్ని తీర్చిదిద్దుతామంటూ కాంగ్రెస్ తీసుకొచ్చిన 765 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలోని ఫ్యూచర్ సిటీ ప్రణాళికలన్నీ కాగితాలకే పరిమితమయ్యాయి. కాగితాల్లో కనిపిస్తూ, జనసంచారమే లేని ఊహా నగరానికి మెట్రో పరుగులు పెట్టిస్తామని చెప్పి.. కోర్ సిటీలో మెట్రో ప్రతిపాదనలను అటకెక్కించింది. అలా నగరంలో రూ.24 వేల కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఫేస్-2 మెట్రో విస్తరణలో నార్త్‌సిటీకి చోటు కల్పించకుండానే ఫ్యూచర్ సిటీకి మెట్రో అంటూ హడావుడి చేసింది. రూ.24 వేల కోట్ల మెట్రో ప్రాజెక్టు ప్రతిపాదనలకు ఏడాదిన్నర గడిచినా కేంద్ర నుంచి అనుమతులు తేలేకపోయింది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-325317

OLD AGE HOME

★వృద్ధులు, NRI's, లగ్జరీ రూమ్స్, లిఫ్ట్ @ మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్. ఉప్పల్ & చిర్యాల్ 'X' రోడ్, మీన్స్ హోమ్స్. భోజనం, వసతి. 7981467036, 9391039990, 6281125552.
NT-336465

HOUSE FOR SALE

★రూ. 47,00,000/-లకే ఇండిపెండెంట్ హౌస్ HMDA, RERA, విజయవాడ హైవే & సాగర్ హైవే, ఇబ్రహీంపట్నం ఫ్యూచర్ సిటీ, బ్యాంక్ లోన్. Ph: 6303493745.
NT-325253

PLOT FOR SALE

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీ నగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877.
NT-336360

★యాదాద్రికి సమీపంలో RRRకి దగ్గరలో మోత్కూర్ రోడ్ చీమలకొండూరు గ్రామంలో ఫార్మ్‌ల్యాండ్‌లో ప్లాట్స్ అమ్మబడును. Sq.yd.: 3,999/- మాత్రమే. వివరాలకు: 7989747927.
NT-330890

★యాదాద్రి దగ్గరలో DTCP & RERA Approved విల్లా ప్లాట్లలో నెలకు 12,000/- రూపాయల EMI కట్టి, 50 నెలల్లో ప్లాట్‌ను మీ సొంతం చేసుకోండి... Ph: 6304274859.
NT-325315

★100 Sq.yards 1,95,000 Near Siddipet 97K Registration. 120 Sq.yards 6 Lakhs Near Airport Shadnagar, 2BHK 47 Lakhs, 1 Acre 1 CR 50 Lakhs. 8978181683.
NT-330891

FOR RENT

★Commercial Space for Rent: 1600 Sft., Semi-Furnished with Parking @ KPHB Road 1, above Dominos. 8885774274.
NT-9529

LEASE / SALE

★New Godown 1800 Sft. with 2 Floor Metal Fabrication with Racks for Sale @ as is where is / Lease @ Gajularamaram. 9000240480 / 7207888295.
NT-336482

LEASE / RENT

★అత్తాపూర్ ప్రాంతంలో పెట్రోల్ బంక్ కోసం 40 నుండి 100 అడుగుల మెయిన్ రోడ్‌కు 90 అడుగుల రోడ్ ఫేసింగ్‌తో 1000 చ.గజాల స్థలం కావలెను. Ph: 9000411234.
NT-336443

INSURANCE

★స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి లేదా ఏజెంట్‌గా చేరడానికి సంప్రదించండి. ఫోన్: 9000543747.
NT-330862

WANTED

jobs Apply Now!

★ప్రముఖ కంపెనీలో పని చేయుటకు "సేల్స్ మేనేజర్లు" మరియు "Accountants" (అకౌంటెంట్లు) కావలెను. Qualification: Degree / MBA, Salary: 20,000 + Incentives + Petrol Allowance. Contact: 8096403602.
NT-330861

★HMDA & DTCP & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS/AGMS/DGMS/GMS కావలెను. 7981217883.
NT-325306

★అర్జెంటుగా స్త్రీ/పురుషులు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం కలదు @ L.B.నగర్ & ECIL. సంప్రదించండి: 8639570385, 9392663777, 9246663777.
NT-325308

★VSSA NGOలో పని చేయుటకు కౌన్సిలర్స్ MA సోషియాలజీ/MSW/GNM 17200 & ఫీల్డ్ స్టాఫ్ టెన్త్ పాస్/ఫెయిల్ 12000 Male & Female కావలెను. Ph: 8978979782, 7569586509, vssahyd@gmail.com
NT-330889

WANTED SECURITY

★సెకూరిటీ ఫీల్డ్ ఆఫీసర్ (10+yrs. Exp.), సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ (3+yrs. Exp.), సెక్యూరిటీ గార్డ్స్ హైదరాబాద్ మొత్తం. Call: 6309847799, 6309857799, 6309897799.
NT-336487

CHANGE OF NAME

★I, ARIHANT NOWLAKHA, S/o. Aloke Nowlakha, R/o. Flat No. 411, Rahul Rich Land, Srimalle Nagar Colony, Pillar No. 118, Attapur, Rajendranagar, KV Rangareddy-48, Telangana, have Changed My Name as ARIHANNT JAIIN.
NT-330892

CHANGE OF NAME

★I, LOKAM SPANDANA, D/o. Veeranjaneyulu EX W/o. Nette Saikiran, R/o. 1-243, Thallamada Village, Near to Water Tank, Sathupalli, Khammam Dist., Telangana-507 303 declare that I got Divorced from My Husband vide Court Decree FCOP No. 1061/2023, Dated 19/02/2024. Further I remarried with Satheesh Kantam, S/o. Kantam Rama Krishna, Further I have Changed the Name of My Minor Daughter Namely NETTI JOSHVIKA, Aged 10 years and she shall hereafter be known as LOKAM JOSHVIKA respectively. Further I declare that Name of the Father of My Minor Daughter may be known as SATHEESH KANTAM in future for all purposes.
NT-5054

★I, hitherto known as ANNAPUREDDY GV MANIKANTA REDDY alias ANNAPUREDDY GANGADHARA VEERA MANIKANTA REDDY, Son of Annapu Reddy Eswara Reddy, Residing at 76-17-485, Bhavani Puram, Urmila Nagar, Vijayawada (Urban), Krishna, Andhra Pradesh-520 012, have Changed My Name and shall hereafter be known as ANNAPUREDDY MANIKANTA REDDY.
NT-Prasad

★I, VIOLA VINCENTBHAI LEWIS, D/o. Vincentbhai Jeromebhai Lewis, R/o. P.No. 33/b, Womens Co-op. Housing Society, Yousufguda, Khairatabad, PO: Yousufguda, Hyderabad-500 045, have Changed My Name to VIOLA LEWIS for all purposes.
NT-Click

LOST

★I, SOMA PRIYANKA, D/o. Prabhakar Reddy, R/o. H.No. 4-11-202/1, Chaitanyapuri Colony, G.V.Guda Road, Nalgonda, TG-508 001. My Daughter ISHIKA REDDY YANALA (U.S. Citizen) holder of U.S. Passport No. A04161857, Lost her Passport while travelling from Kokapet to Narsingi Circle on 30/04/25. If anyone found, pls. Cont: 9440204111.
NT-336489

★I, PATHI SRIKANTHA RAO, S/o. Late Pathi Devanandham, R/o. H.No. 2-77/3/B/IP, Narsingi, Narsingi Gandipet, R.R. Dist., T.S-89, have Lost My Original Sale Deed Document No. 8563/2018 S.R.O. While house shifting from Kokapet to Kokapet sorrounding area. If anyone found, pls. Cont: 9989434784.
NT-342908

★It has been informed that Original Documents No. 6026/1982, Plot No. 1064 of I Lost to traveling to Shabad to Nagarguda. If anybody found, please Contact me. My Name CHAMBETI RAJESH, S/o. Chambeti Nageswara Rao, Phone No: 09440424771.
NT-342908

★I, PULAPALLY VANAJA, W/o. Mr. Pulapally Krishna Reddy, R/o. H.No. 1-72, Hydershakote Village, Gandipet, RR Dist., TG-91, have Lost My Regd. Sale Deed Doct. No. 3417/2019, while travelling from Bandlaguda Jagir for Xerox. If anyone found, pls. Cont: 9985323190.
NT-336490

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

Cell: 9848077857

రాజేంద్రనగర్ : 9182777805 | ఉప్పల్, తార్నాక : 9182777209 | అబిడ్స్, మెహిదీపట్నం : 9182777126 | మల్కాజిగిరి, E.C.I.L : 9182777125 | L.B.నగర్, వనస్థలిపురం : 9182777808 | బి.ఎన్.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివరించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధ